శ్రీ లోకాత్మ శతకము

13527

శ్రీరస్తు

REGISTRAR OF BOOKS
19 OCT 1925
MADRAS

సీతారామ శతకము.

ఇది

శ్రీ పొణుకుపాటి కోటయ్యగారి

ప్రోత్సాహముచే

భగవద్భక్తులగు సుజనులకు నీతి-భక్తి-జ్ఞాన

వైరాగ్యాది బోధదాయకంబగునటుల

పులవర్తి అన్నపూర్ణయ్యశాస్త్రిచే

రచియింపఁబడెను

మొదటి కూర్పు 1000.

కాకినాడ

ది ఆల్బర్టు పవర్ ప్రింటింగు వర్క్సు, కాకినాడ

ముద్రింపఁబడెను.

కాపీరైటు 1925. వెల 0-2-0.

శ్రీరస్తు.

శ్రీ పొణుకుపాటి కోటయ్యగారి వంశావళి.

శ్రీశౌరిప్రియ భక్తియుక్తుఁడు ద్విజ • శ్రేష్ఠుండుసత్యతుమా•
సౌశీల్యాదిమహాగుణాకరుఁడుశ్రీ•శాండిల్యగోత్రోద్భవుం।
డాశాపూర్ణయశుండు శ్రీ పొణుకుపా•ట్యాఖ్యాన్వయాం
భోధిరా। కాశీతద్ద్యుతియొప్పు సాంబయసమా•ఖ్యప్రాజ్ఞుఁ
డత్యంతమున్. ౧

గీ. అట్టి సాంబయవర్యున • కరయధర్మ
పత్ని వేంకటలక్ష్మియన్ • పరమసాధ్వి
యందు బ్రహ్మయ రామయ • యనగ సుతులు
• పొడమిరిర్వురు సుగుణసం • పూర్ణులగుచు. ౨

క. ఆ యిర్వురిలో నగ్రజుఁ
డైయొప్పు ఘనుండు బ్రహ్మ • యాఖ్యునకధిక
శ్రీయుతయగు పుల్లాంబా
ఖ్యాయువతీరత్నమంద • హస్కర నిభులై. ౩

సీ. విమలసద్భక్తి సం • ప్రీణిత శ్రీ నార
సింహుండు శ్రీనర • సింహ ఘనుఁడు

పరిబలభక్తిజ్ఞాన • వైరాగ్యభాగ్య వి
భాసమానుండు సాం • బయ్యఘనుండు
శాంతదయా సత్య • శౌచాది సుగుణ ప
రాయణుండౌచు నా • రాయణుండు
బహుళపిష్ఠ నిజనామ • పతిసంతోషిత
గౌలిసుబ్రహ్మణ్య • సుగుణశాలి.

గీ. ఎనగిఁబుట్టిరి నల్వురు • తనయులోలి
కలిసజన్మని నలువద • నములఁబోలి
పాపములనెల్ల దూరంబు • పారఁద్రోలి
విమలగుణములఁ బ్రజల మె • ప్పింపఁజాలి. ౪

చ. సురుచిర సత్యసంధుఁడు య • శోనిధి నిర్మలచిత్తుఁడున్ స
దా। హరిభజనానురక్తుఁడున • హంకృతిదూరుఁడుపుణ్యకా
ర్యరత। త్పరుఁడును దారుఁడున్ పోణుకు • పాతకల్పాంబుధి
పూర్వసోముఁడు। సరసగుణాకరుండ హాహా • సాంబయ
సహస్ర నుతింప శక్యమే. ౫

గీ. అట్టి సాంబయమహర్యన • కధికభక్తి
నలుప్పు సౌభాగ్యవతియును • సాధ్వియందు
వేంకటేశ్వరకోటు యూ • భిఖ్యలనగఁ
బాడమిరిద్దరుసుతులు పరి • భూతమతులు. ౬

ఉ. అందు కనిష్ఠుఁడైయలరు•నార్యజనాతిహితుండు కోటయా।
ఖ్యందగు నుత్తముండు పర•మాత్మనుదన్నుఁగఁగాంచునట్టి
నే। ర్పొందిన తత్త్వవేది కడు • నూర్జితుఁడుఁ నిరతాన్న
దాతృతా। నందిత నిర్మలాత్మిధి జ • నప్రియకరుఁడరయంగ
నల్పుఁడే.

గీ. అతఁడు గనియెను రామసు • బ్బాంబికాఖ్య
రమణియందొక్క తనయుని • బ్రహ్మయాఖ్యు
నవలవేంకటసౌభాగ్య • మరియు ముద్దు
గులుకు ననసూయయనియొప్పు • కొమరితలను. ౮

క. ఏతాదృశగుణుఁడై నా
చేతఁ శతకంబు నొకటి • చేయించి మహా
ప్రీతిగఁ బంకజహారము
రీతిగ నర్పించెనతఁడు • శ్రీరామునకుఁ. ౯

గీ. అధికదయమీర రామసు • బ్బాంబికాఖ్య
సుదతితోఁ నొప్పు కోటయ • సుజనమణికి
పుత్రపౌత్రాయు రారోగ్య • భూరి భాగ్య
ములనుదయచేసి రఘునేత • ప్రోచుఁగాత. ౧౦

ఇట్లు,
పులవర్తి అన్నపూర్ణయ్యశాస్త్రి.

శుభమస్తు.

శ్రీ సీతారామచంద్ర పరమాత్మనేనమః.

సీతారామ శతకము.

దైవప్రార్థన పద్ధతి.

౧. శ్రీ పొనుకుపాటి వంశా
కూపారసమగ్రసోము ♦ కోటయనామున్
జేపట్టి మనుపుమధిక
శ్రీపూర్ణునిగా నొనర్చి ♦ సీతారామా. ౧

౨. శ్రీ విఘ్నేశునిదొలుతన్
భావించి విరించి సతిని ♦ భజియించి మరిన్
శ్రీ వెంకటరమణగురున్
సేవించెద మేలుగలుగ ♦ సీతారామా. ౨

౩. ఇలనాల్గునైదు వేయును
తలలుంగలవారలైన ♦ దగరనివిబుధుల్
బలుకంగ నొక తలవాడను
తెలువుగ నిను బొగడంగలనె ♦ సీతారామా. ౩

క. ప్రతికల్పంబున మాయా
చతురుఁడవై బ్రహ్మ విష్ణు • శంకరనామా
కృతులం ధరించి సృష్టి
స్థితి లయములొనర్తు వీవె • సీతారామా. ౪

క. తామసమువిడచి మదినొక
కామమునుంగోరకుండి • కడుభక్తిని నీ
నామమువదలనివారికి
క్షేమముగలిగింతు వెప్డు • సీతారామా. ౫

క. ఆలింపుము నాదుమొఱన్
చాలింపుము కరుణతోడ • భక్తుఁడ నాపైఁ
జాలింపుముకోపము పరి
శీలింపుము నాదుమనసు • సీతారామా. ౬

క. ఆతత సంసారార్ణవ
భీతుఁడనైనిన్ను శరణు • వేడితిఁగరుణన్
బోతమవై దాటింపుము
చేతఃప్రభవాభిరామ • సీతారామా. ౭

క. శరణాగత జనవత్సల
కరుణాకర పరమపురుష • కలికలుషహరా
సురముని సన్నుతసమర
స్థిరవిక్రమశత్రుభీమ • సీతారామా. ౮

క. నవనవమేఘశ్యామా
రవికులజలరాశిసోమ ♦ రాక్షసభీమా
పరివిమలసుగుణస్తోమా
శివనుత మహనీయనామ ♦ సీతారామా.

క. కుశలవులమాడ్కి నాకును
గుశలంబొనరింప వలయు ♦ గుణరత్ననిధీ
విశదముగ నన్ను మూడవ
శిశువునిగాఁ జూచికొనుము ♦ సీతారామా. ౧౦

—: సుజనపద్ధతి :—

క. నీతియుభక్తియుధర్మ
ప్రీతియువినయమునుగలిగి ♦ వెలయు మహాత్మున్
బ్రోతువు విభీషణునివలె
చేతఃప్రియమొదవ మిగుల ♦ సీతారామా. ౧౧

క. తులువలు చూపోపకకడు
చలమున విఘ్నంబులెన్ని ♦ సలిపినగానీ
బలవత్తర భక్తుఁడిలన్
జెలువగు నీసేవవిడఁడు ♦ సీతారామా. ౧౨

క. పరిహాసంబునకైనను
బరుషపుమాటలనుగాని ♦ పనులంగానీ

యొరుమనసు నొవ్వనీడ
చ్చెరువుగసుజనుండు భువిని ♦ సీతారామా. ౧౩

క. ఇప్పుడమినేరికేనియు
నొప్పుగఁదాఁజేసినట్టి ♦ యుపకారంబున్
మెప్పునకై యితరులతోఁ
జెప్పఁడుతానెప్పటికిని ♦ సీతారామా. ౧౪

క. కలనైనగల్ల లాడఁడు
వలపుననిలుపండు మనసు ♦ పరవనితలపై
ఖలజనుల గోష్ఠిసేయఁడు
చెలువుగసుజనుండు భువిని ♦ సీతారామా. ౧౫

క. ఘనుడెంత ధనముగల్గిన
మనమునదా గర్వపడఁడు ♦ మాన్యులయెడలన్
వినయంబును విడనాడఁడు
చెనటిపనుల్ సేయఁడెప్పుడు ♦ సీతారామా. ౧౬

క. కడుఘనుని మానవిభవము
చెడుగుల దుర్భాషణములఁ ♦ జెడదెన్నటికిన్
బుడమినిజంగముపరపతి
చెడునేశునకములు మొఱుఁగ ♦ సీతారామా. ౧౭

క. శత్రునిపైనియుదుశ్చా
రిత్రముఁగల్పింపఁడెప్పుడు ♦ ప్రియమొనరించున్

కృత్రిమ గుణములఁదాల్పఁడు
చిత్రంబుగ సుజనుఁడెపుడు ♦ సీతారామా. ౧౮

క. న్యాయంబుగ యాచకసము
దాయంబున కర్థమిచ్చుఁ ♦ దానిప్పించున్
జేయునుసత్కార్యంబులు
చేయించును సుజనుఁడెపుడు ♦ సీతారామా. ౧౯

క. అలఘుల సంగతినల్పుఁడు
వెలయును ఘనుడగుచుఁబరశు ♦ వేదినిసోకన్
లలి నినుముసువర్ణంబై
చెలువొందిన మాడ్కిభువిని ♦ సీతారామా. ౨౦

—: దుర్జనపద్ధతి :—

క. ఇలమోళ్లననుచు నట్లును
శిలలైనను గఱఁగునట్లుఁ ♦ జేయఁగవచ్చున్
దులువలహృదయంబులు రం
జిలఁజేయఁగ బ్రహ్మతరమె ♦ సీతారామా. ౨౧

క. ఇంచుకయుఁదనకు లాభము
నెంచకనిర్హేతుకముగ ♦ నెపుడు సుజనులన్
వంచకుఁడై దుష్టుఁడు హిం
సించును వృశ్చికముభంగి ♦ సీతారామా. ౨౨

క. కూ్రరాత్మునిహృదయంబున
గారుణ్యము కలుగదెంత • కష్టముపడినన్
గారణములెన్ని పన్నిన
జేరునె వేమునకుతీపి • సీతారామా. ౧౩

క. ఘనులు తనకెన్ని లాభము
లొనరించిన మెచ్చఁడధముఁ • డుర్వీస్థలిలో
జనులెన్ని నగలుభూషిం
చిన మెచ్చునె కొయ్యబొమ్మ • సీతారామా. ౧౪

క. అతిఘనుని వేషమున దా
నతినీచుండధికుఁడగునె • యల్పుఁడు గాకన్
సతతము తుండముకలదని
సితగజమునకెనయె దోమ • సీతారామా. ౧౫

క. ఖలధనము ఖలులకేయగు
బాలుప్పఁగ సజ్జనులకగునె • భుజియింపగవే
ములపండ్లు కాకులకువలెఁ
జిలుకలకుపయోగమగునె • సీతారామా. ౧౬

క. కడు నీచు నాశ్రయించిన
గడతేరను నెంతఘనుని • గౌరవమైనన్
బుడమి నిడంకముకలసిన
జెడదే బంగారుమహిమ • సీతారామా. ౧౭

క. కటు నీచులు సుగుణములన్
విడనాడుచుఁ దోషములనె ♦ వెదకుదురిలలో
నొడలెల్లమూని యీఁగలు
చెడురణములె వెదకునట్లు ♦ సీతారామా. ౨౮

క. గురులోభి నెంతఁగొలచిన
సరగున దారిద్ర్యమడఁపఁ ♦ జాలఁడు ధరణిన్
బిరికిని శరణొందిన జె
చ్చెర నభయంబీయఁగలఁడె ♦ సీతారామా. ౨౯

క. అనయము ఖలులతిపరిచయ
మున జేతుర నాదరంబు ♦ పూజ్యులకెపుడున్
శునకము లతి లాలన జే
సిన నాకవె మీఁదనెక్కు ♦ సీతారామా.

—: ధర్మ పద్ధతి :-

క. వలనుగ ధర్మము నెల్లెడ
నిలుప నధర్మంబు నణప ♦ నేర్పరివై నీ
విల నవతరించుచుందువు
చెలువారఁగ యుగయుగమున ♦ సీతారామా. ౩౦

క. ఎచ్చట ధర్మము నిలుచును
నచ్చట విజయంబు నిశ్చ ♦ యంబుగ గలుగున్
మెచ్చగు సత్యముగలచోఁ
జెచ్చెరసిరి గల్గునట్లు ♦ సీతారామా. ౩౧

క. గురుతరమగు యశమిందును
బరమందునఖండసుఖము ♦ పార్జించుటకున్
బరమంబగు ధర్మమె సు
స్థిరమగు సాధనముగాదె ♦ సీతారామా. ౩౩

క. క్రతువులొనర్చుట సత్య
వ్రతమూనుట భూతదయయు ♦ బహుశాంతియుఁ దా
తృతయును మొదలగు గుణములె
క్షితినుత్తమధర్మమరయ ♦ సీతారామా. ౩౪

క. కాయక్లేశము ప్రాణా
పాయమ్మును నఖిలవిత్త ♦ భంగమునైనన్
న్యాయముఁదప్పిన పనులం
జేయరుధర్మాభిరతులు ♦ సీతారామా. ౩౫

క. మునుమున్ను ధర్మపరులగు
జనులిడుములఁబడిన పిదప ♦ సమధికసుఖులై
మనుదురు కడు పథ్యముఁజే
సిన రోగులకరణి నెప్పుడు ♦ సీతారామా. ౩౬

క. అనిశము ధర్మముఁదప్పని
మనుజులకష్టములఁబాపి ♦ మనుతువు యదునం
దను డలపాండవులనఁబ్రో
చి నగతి బహుసుఖములిచ్చి ♦ సీతారామా.

మేలగు సత్రింబులు దే
వాలయములు నిల్పుటయును • నర్థులకోర్కుల్
పాలించుటయును వితరణ
శీలికి ధర్మంబుగాదె • సీతారామా. ౩౮

క. ఘనమగు నాయువు నర్థం
బును గామముయశముబలము • పుణ్యము సుఖముల్
గని మనుటకు ధర్మముమిం
చిన సాధనమొకటిగలదె • సీతారామా. ౩౯

క. బలు పుణ్యపు కృత్యంబులు
సలుపుట దోషంపుపనులు • సలుపమియునుగా
కిలలో వేఱుగనున్నదె
చెలువగు ధర్మంబనంగ • సీతారామా. ౪౦

—: అ ర్థ ప ద్ధ తి :—

క. ధనమున వశమగు సర్వం
బునుగావున మిగులఁగష్ట • ములకోర్చియునై:
సను మొందుగ ధనమునె నే
ర్చినగతి నార్జింపవలయు • సీతారామా. ౪౧

క. విత్తము లేనపుడెంతటి
యుత్తముఁడైనను బ్రశస్తి • నొందఁడు జగతిన్
నెత్తావిలేని సుమమును
జిత్తంబున మెత్తురెవరు • సీతారామా. ౪౨

క. ధనమును ధర్మమునకు సా
ధనముగ నార్జించునతఁడె • తగు నిహపరసా
ధనములఁగావున బీజమె
చ్చినగతి నార్జించుటొప్పు • సీతారామా. ౪౩

క. తొలిజన్మంబున ధనమ
ర్థులకిడుటన్ గలిగె నిపుడు • ధ్రువముగ ముందున్
గలుగు నిపుడిడిన ననుచున్
జెలువుగఁ బ్రాజ్ఞుఁడు గ్రహించు • సీతారామా. ౪౪

క. కడులోభియర్థమర్థుల
కిడఁడదికడ తేరుననుచు • నీయమిచే వ్రే
ల్మిడి పైజన్మంబున వ
చ్చెడి లేమి నెఱుంగఁడకట • సీతారామా. ౪౫

క. వందలకొలది ధనంబును
బొందిన తన వెంట రాదు • భువిలోననుచున్
డెందమున నరసియర్థుల
జెందించెడు నతఁడె సుమతి • సీతారామా. ౪౬

క. కులమునకు వన్నె దెచ్చును
బలమిచ్చును సొగసుఁగూర్చు • బహుసుఖమొసగున్
జెలిమిఁ గలిగించుఁ గలిమిన్
జెలువుగ వర్ణింపవశమె • సీతారామా. ౪౭

క. వనితాకనకంబులలోఁ
గనకమె ఘనమగును వనిత • కను యువకుల నా

స్థనుగొల్పు నఖిలజన రా
జిని గనకము మోహపెట్టు • సీతారామా. ౪౮

క. నీ కృపగల యతఁడర్థము
గైకొనుటది యేమి గొప్ప • కావ్యము జగతిం
బ్రాకటముగ సురరాజ్యముఁ
జేకొనినమైనను జెలంగు • సీతారామా. ౪౯

క. కేవలముగఁ గామంబుఁ బ
ట్కై విత్తముఁ గూర్చుటొప్పు • దంతియె కాని
భావింప నీకు పదముల
సేవకుఁ గూర్చుటయె మేలు • సీతారామా. ౫౦

—: కా మ ప ద్ధ తి :—

క. పొందుగ ధర్మార్థంబుల
కెందును భంగంబు గలుగ • నీయక విషయా
నందంబులపైఁ గోరికఁ
జెందుట తగు కామమంద్రు • సీతారామా. ౫౧

క. తన శత్రువులందెల్లను
ఘనులంత శత్రులందు • కామము ఘనమై
చనుగావున గామము గె
ల్చినయాతఁడె శత్రువిజయి • సీతారామా. ౫౨

క. కడతేయును ధనమయశము
వాడమును గష్టంబు లొసఁగు • పుణ్యంబడఁగున

గడుకామికి నెయ్యేలన్
జెడునిహ పరసుఖములెల్ల • సీతారామా. ౪౩

క. కేవలకామాతురుఁడగు
రావణుఁగతిఁ జెడును నిక్క • మహితుండైనన్
గావున గేవలకామము
సేవించుట మిగులహాని • సీతారామా. ౪౪

క. అనవరత విషయభోగం
బున హెచ్చునుగాని కామ • ముశమింపదిలన్
గొనకొని ఘృతమెంత యుఁ బో
సిననారు నెమంటనగ్ని • సీతారామా. ౪౫

క. కామము తగవాకవేళన్
గామించిన నీ పదములె • కామింపవలెన్
బ్రేమించి శ్రితులకధిక
క్షేమములిచ్చెదవుగాన • సీతారామా. ౪౬

క. ఉన్నతతర విజ్ఞానధనము
హరియించెడి కామచోరు • నార్యులు హృత్స్థ
దిరము దరిజేరనీయరు
చెఱుతురు ధృతిఖడ్గమూని • సీతారామా. ౪౭

క. కామాదిదుష్టసంగతిఁ
బ్రేమింప నిజనుల సుకృతుల • విధమున బహుల స

త్కామితములఁ దీర్చుచు సు
శ్రీమంతులఁ జేయుచీవు • సీతారామా. ౫౮

క. జగతిని దుర్వ్యసనంబులఁ
దగులక నీ దరి సన్నఁ • దాటక తగురీ
తిగఁ గామసుఖంబుల వా
సిగ నొందుట తప్పగాదు • సీతారామా. ౫౯

క. కాంతయుఁ గనకంబును బల
వంతపు విషయమ్ములందు • వ్యసనముగల వాఁ
డెంతయు చేయుం బవలును
జింతిలుమని శాంతిలేక • సీతారామా. ౬౦

—: మోక్ష పద్ధతి :—

క. ఇందును ముందునుగల యా
నందము లెల్లను గణించు • నయముగ మోక్షా
నందము తా నెప్పటికిని
జెందదు నాశంబు నహహా • సీతారామా. ౬౧

క. సన్మునిహృ య ధ్యేయుని
జన్మజరామరణరహితు • శాశ్వతుఘనును వి
ద్వన్మానసీకు విభునిను
జిన్మయుఁ గనుటయె ముక్తి • సీతారామా. ౬౨

క. నినుధ్యాని మెటు పెను
క్కినతోఁడ మోక్ష ధర్మమర • టన్యాయం

బున నీవయగుచుఁగడు హె
చ్చినసుఖమైచెలఁగునెపుడు • సీతారామా. ౬౩

క. ఘన యోగరతుఁడు నీపై
నెనరున నీలోన గలసి • నీవేయగు నె
ట్లన నీరము పాలంగల
సిన బాలై యలరుగాదె • సీతారామా. ౬౪

క. సాలోక్యము సామీప్యము
చాలగ సారూప్యమవల • సాయుజ్యమనన్
నాలుగు తెఱగుల మోక్ష
శ్రీలలనామణి చెలంగు • సీతారామా. ౬౫

క. వలనుగ నీ భక్తులతోఁ
జెలిమియు సంభాషణంబు • సేయుచుఁ బహు ని
ర్మలులగు పుణ్యాత్ములకున్
జెలువగు సాలోక్యమమరు • సీతారామా. ౬౬

క. హరినారాయణ పరమే
శ్వర మాధవశౌరి భక్త • వరదా? యని నిన్
గరముభజించెదు నరులకు
స్థిరమగు సామీప్యమమరు • సీతారామా. ౬౭

క. వర కుసుమంబుల నీపద
సరసిజములనెపుడు పూజ • సల్పెదు నధిక

స్థిరభక్తితత్పరుల క
చ్చెరువగు సారూప్యమమరు • సీతారామా. ౧౮

క. ఘనమగు జగంబునంతయు
నినుగా నినుదన్నుగాఁగ • నిశ్చయబుద్ధిన్
గనునతనికి నన్నిటిమిం
చినదగు సాయుజ్యమమరు • సీతారామా. ౧౯

క. మనుజుఁడు ముక్తి సుఖముమఱ
గిన నన్యసుఖంబు లిచ్చ • గింపఁడు నిదురన్
గనునా తండమృతము ని
చ్చిన మెచ్చునె నిదురమాని • సీతారామా. ౨౦

—: భ క్తి ప ద్ధ తి :—

క. ఎంతెంత వెతలురానీ
యింతంతనరాని సిరులు • నెసగినగానీ
యెంతయు భక్తుండన్యముఁ
జింతింపఁడు నిన్ను దక్క • సీతారామా. ౨౧

క. ఎక్కుడువిద్యలునేర్చిన
మిక్కిలి ధనవంతుఁడైన • మేలగువ్రతముల్
పెక్కులు క్రతువులొనర్చిన
జిక్కవు సద్భక్తిలేక • సీతారామా. ౨౨

క. మంగళగుణుఁడగు నీ భ
క్తుంగనుగొని యముఁడు వెరచుఁ • గుంభినియందు
త్తుంగంబగు మాతంగము
సింగముఁగని వెరచినట్లు • సీతారామా. ౨౩

క. కరములనినుఁ బూజించుట
శిరమున మ్రొక్కుటయు జిహ్వ • చేఁ బొగడుటయున్
నిరతము మదిఁదలచుట సు
స్థిర భక్తికి లక్షణంబు • సీతారామా. ౨౪

క. కుందమ్ములఁ గెందమ్ముల
గందమ్ములఁబూజసేసి • కందమ్ములనిన్
సందర్శించు మహాత్ములు
చెందెదరు శుభంబులెల్ల • సీతారామా. ౨౫

క. కొందరు రాజ్యములొందిరి
కొందరు బలపౌరుషములు • కొందరు ముక్తిన్
గొందరు దీర్ఘాయుష్యము
జెందిరి నీ భక్తిజేసి • సీతారామా. ౨౬

క. గిరులందు మేరువుంబలెఁ
దరులందును గల్పకము వి • ధంబున మెరయున్
నరులందు నీదుభక్తుఁడు
చిరతరసత్కీర్తిఁజెంది • సీతారామా. ౨౭

క. తనువెల్లఁ బులకరింపఁగ
గనులం దానందబాష్ప • కణములు గ్రమ్మన్
వినుచుందురు నీ కథలు లభిం
చినతరి నీ భక్తులెప్పుడు • సీతారామా. ౭౮

క. నీవే తల్లియుఁ దండ్రియు
నీవే గురుఁడవును దోడు • నీడయు నీవే
నీవే దైవంబని నిను
సేవించును భక్తుఁడెపుడు • సీతారామా. ౭౯

క. కామక్రోధాదులఁ దా
నేమియుఁ జేరనీక కడు జి • తేంద్రియుఁడై నీ
నామమె నుడువుచు నిజహృ
త్సీమన్నిను భక్తుఁడరయు • సీతారామా. ౮౦

—: జ్ఞానపద్ధతి :—

క. సురనర గిరిముఖ్యచరా
చరరూపంబగు జగంబ • సత్యంబనియున్
బరమాత్మ సత్యమనియును
స్థిరముగ నెఱుగుటయె యెఱుక • సీతారామా. ౮౧

క పరవనితను దల్లివలెన్
బరధనమును మంటిబెడ్డ • వలెను జనులనెం
దరినిం దనవలె గాంచును
స్థిరమతి విజ్ఞానియెపుడు • సీతారామా. ౮౨

క. సారంబగు విజ్ఞానము
భూరి మహాశాస్త్రరంగ ములఁబొంగెడు సం
సారాబ్ధిదాటి నీ దరిఁ
జేరఁగనొక నొప్పునావ • సీతారామా. ౫౩

క. సమలోష్టకాంచనుండును
సమశీతోష్ణుండును సమ • శత్రుహితుండున్
సమసుఖదుఃఖుఁడునై మిం
చి మహిన్విజ్ఞానియలరు • సీతారామా. ౫౪

క. భానుఁడు వొడమినతోడనె
మానుగఁ జీకటి నశించు • మాడ్కిని జగతిన్
జ్ఞానము వొడమినతోడనె
క్షీణంబై చెడున విద్య • సీతారామా. ౫౫

క. కనబడునవి యెల్లనుమరి
వినబడునవి యెల్లమరియు • విశ్వంబెల్లన్
మనమున నిన్నుగభావిం
చిన ఘనునకెకలుగు ముక్తి • సీతారామా. ౫౬

క. జ్ఞానంబను ప్రాసాదము
పై నారోహించి ముక్తి • వనితామణితో
మానుగని త్యానందము
చే నెనసఁగను యోగియొప్పుడు • సీతారామా. ౫౭

క. నీవే కర్తవు భర్తవు
నీవే సంహర్తవనియు • నిఖిలమునకు నీ
వేవిభుఁడవనియు జ్ఞానులు
సేవింతురు నిన్నెరింగి • సీతారామా. ౮౮

క. జ్ఞానాంజనమున ముక్తిని
ధానముఁగని ధనికులైన • ధన్యాత్ములకున్
నానా విధవిభవంబుల
చే నొప్పు జగంబు తృణము • సీతారామా. ౮౯

క. ధీమంతులు జ్ఞానాసిని
గామక్రోధాదిరి పుల • ఖండించి యశ
శ్శీమీఱ మోక్షరాజ్య
శ్రీమించి సుఖింతురెపుడు • సీతారామా. ౯౦

—: వై రా గ్య ప ద్ధ తి :—

క. ఘోరంబగు సంసృతిపైఁ
గూరిమిగలవారు వెతలఁ • గుందెదరందున్
వైరాగ్యముగలవారిఁ
జేరదుభయమెన్నటికిని • సీతారామా. ౯౧

క. ఇలసత్క్రచందనవనితా
దులుభోగానంతరమున • దుఃఖదములుగా

తెలిసియు వాని భజింపరు
చెలువొందు విరక్తులెపుడు • సీతారామా. ౭౨

క. కాయములు నీటిబుగ్గలు
ప్రాయములును మెఱుపులతలు • బహుభోగంబుల్
హేయములు సనియుఁ బ్రాజ్ఞులు
సేయరు సంసారవాంఛ • సీతారామా. ౭౩

క. నీవిచ్చిన నదులుండఁగ
నీవిచ్చిన తరులు గిరులు • నిఖిలమునుండన్
గేవల నిజపోషణకై
సేవింపఁగనేల నొరుల • సీతారామా. ౭౪

క. వెనుకటిపుణ్యము నెల్లను
జనఁజేసి లభించునట్టి • సంపదలెల్లన్
మనమున గొంచెము చర్చిం
చిన నవి యాపదలుగావె • సీతారామా. ౭౫

క. గేహములందును మేలగు
వాహనములయందు • రమ్యవస్తువులందున్
దేహములందును నిల్వరు
స్నేహంబు విరాగులెపుడు • సీతారామా. ౭౬

క. దారసుతాదిగ్రాహము
భూరి మహాశాతరంగ • మును మోహ మహా

వారి యపారభవాంబుధిఁ
శేరి తరింపంగ వశమె • సీతారామా. ౯౭

క. వనమైననేమి గృహమై
ననునేమి వసించుటకుఁ మ • నంబున నిన్నే
మనన మొనర్చుచు మైమఱ
చిన విషయవిరక్తమతికి • సీతారామా. ౯౮

క. స్పష్టముగఁ నెందుఁ దృష్ణయె
కష్టంబులకెల్ల మొదటికారణము మహో
త్కృష్టంబగు సుఖమునకై
శిష్టులుగ్గైకొనరు దాని • సీతారామా. ౯౯

క. తిన్నను దినకున్నను ధన
మున్నను లేకున్న నేది • యొదవిన దానిఁ
గ్రన్ననగొని పరితృప్తిఁ
జెన్నొందు మహాత్ముఁడెపుడు • సీతారామా. ౧౦౦

—: మంగళము :—

క. శ్రీ పొణుకుపాటి సత్కుల
దీపక కోటయ్య వరసు • ధీనుతనామా
తాపసమనోబ్జధామా
శ్రీ పృథ్వీజాభిరామ • సీతారామా. ౧౦౧

క. సురుచిర సీతాలక్ష్మణ
భరతారిఘ్నాది సర్వ • పరిజనయుత శ్రీ
సురముని పూజితభక్త
శ్రీకరకరుణాకర జయజయ • సీతారామా. ౧౦౨

క. సుందరరూపములగు సీ
బృందారకనుత పదార • విందములకు మా
వందనములెల్ల సతతము
చెందునుగావుత మహాత్మ • సీతారామా. ౧౦౩

క. మంగళ మంగజకోటి ని
భాంగా నిజ భక్త మాన • సాంబుజభృంగా
రంగత్కరుణాపాంగా
శృంగార గుణానుషంగ • సీతారామా. ౧౦౪

క. శ్రీ జానకీమనోహర
రాజీవదళాక్ష కోటి • రాకాశశి వి
భ్రాజితముఖ భక్త యశ
శ్రీ జయకరసదయ హృదయ • సీతారామా. ౧౦౫

క. కందముల శతక మిది యర
విందమ్ముల సరముమాడ్కి • విరచించితి సీ
కందముగ దీని గైకొని
చెందింపుము శుభములెపుడు • సీతారామా. ౧౦౬

క. శ్రీ పులవర్తి కులాబ్ధిని
శాపతినగు నన్నపూర్ణ • శాస్త్రి సమాఖ్యా
దీపితుఁడను భవదీయ
శ్రీ పదయుగ భక్తియుతుఁడ • సీతారామా. ౧౦౭

క. ఈ పద్య శతకమిలలోఁ
బ్రాపుగఁ జదివినను వినిన • వ్రాసినవారిన్
బ్రోపింపఁజేయు మధిక
శ్రీ పూర్ణసుఖంబులెపుడు • సీతారామా. ౧౦౮

శ్రీ రామచంద్రార్పణమస్తు.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.

కాకినాడ. ఎ. పి. పి వర్క్సు యందు ముద్రింపబడియె.

ఆల్బర్టుపవర్ ప్రింటింగువర్క్సు,

సూర్యారావుపేట;

కాకినాడ.